ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు గురువారం(ఇఫ్తార్-6:33) । శుక్రవారం (సహెర్-5:04)
ANDHRAJYOTHY
5



మహబూబ్‌నగర్
జిల్లా వార్తలు
గురువారం 14 మార్చి 2024



హన్వాడ మండలం యారోనిపల్లిలో నెర్రెలిచ్చిన వరి పైరు



మహబూబ్‌నగర్ జిల్ల హన్వాడ మండలం యారోనిపల్లి గ్రామంలో నీళ్ల లేక వరి పైరును ఎద్దులకు మేపుతున్న రైతు



మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం అజిలాపూర్ గ్రామంలో ఎండిన వరి పంటను మేస్తున్న గొర్రెలు



నారాయణపేట జిల్లాలో వట్టిపోయి రాళ్లు తేలిన భీమా నది



పడి పోయిన నారాయణపేట జిల్లాలోని సంగంబండ రిజర్వాయర్ నీటిమట్టం

యాసంగికి జలగండం

» అడుగంటుతున్న భూగర్భ జలాలు » ధారలా నీటిని పోస్తున్న బోర్లు
» నెర్రెలిస్తున్న వరి పైర్లు » జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టులకింద క్రాప్ హాలిడే
» మహబూబ్‌నగర్ జిల్లాలో గొర్రెల మేతకు వదిలిన పంట » ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తగ్గిన సాగు



నారాయణపేట జిల్లాలో బీటలు వారిన వరి పంట

పాలమూరు/ధరూరు/నారాయణపేట, మార్చి 13: ఉమ్మడి పాలమూరు జిల్లాలో యాసంగి సాగుకు జలగండం పట్టుకుంది. ఈ ఏడాది వానాకాలంలో వర్షాలు సరిగా కురవక పోవడంతో భూగర్భ జలాలు తగ్గిపోయాయి. చెరువులు, బావులు, బోర్లలో నీరు తగ్గింది. మార్చి రెండో వారం నుంచే ఎండల ప్రభావం తీవ్రం కావడంతో బోర్లు సన్నని ధారలాగా నీటిని పోస్తున్నాయి. దాంతో నీరందక పంటలు ఎండుముఖం పట్టాయి.

తగ్గిన సాగు విస్తీర్ణం

ఉమ్మడి జిల్లాలోని జూరాల జలాశయంతోపాటు కోయిల్‌సాగర్, సంగంబండం రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గుతోంది. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవనున్నాయి. 2015 నుంచి 2022 వరకు వర్షాకాలం ముగిసిన తర్వాత కూడా వర్షాలు పడేవి. దాంతో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు నిండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, బోర్లు రీచార్జి అయ్యేవి. ఫలితంగా యాసంగి సాగుకు నీటి ఇబ్బందులు ఉండేవి కావు. రెండేళ్ల నుంచి వానాకాలం ముగిసిన తర్వాత వర్షాలు కురవడం లేదు. ఈ ఏడాది నవంబరు, డిసెంబరు నెలల్లోనే వర్షాలు ముఖం చాటేశాయి. వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో రైతులు పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 2022-23లో యాసంగిలో అన్ని పంటలు కలిపి 1,65,016 ఎకరాల్లో సాగు చేయగా.. 2023-24 యాసంగిలో 1,27,278 ఎకరాల్లో సాగు చేశారు. గత ఏడాది కంటే ఈ సారి 37,738 ఎకరాల్లో సాగు తగ్గింది. గత ఏడాది వరి 1,46,922 ఎకరాల్లో సాగు చేయగా ఈ సారి 1,11,114 ఎకరాల్లోనే సాగు చేశారు. గత ఏడాది కంటే 35,878 ఎకరాలను తగ్గించారు. వనపర్తి జిల్లాలో గత ఏడాది 2,14,207.2 ఎకరాల్లో పంటలు సాగు చేయగా ఈ సారి 1,24,720 ఎకరాల్లో సాగు చేశారు. గతంకంటే 89,487.2 ఎకరాల్లో సాగును తగ్గించారు. ఈ జిల్లాలో గత ఏడాది వరి 1,63,333 ఎకరాల్లో సాగు చేయగా, ఈ ఏడాది 92,207 ఎకరాల్లోనే సాగు చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో గత ఏడాది 1,57,787 ఎకరాల్లో సాగు చేయగా, ఈ ఏడాది 50,526 ఎకరాల్లో పంటలు వేశారు. ఇక్కడ గతం కంటే 1,07,261 ఎకరాల్లో సాగు తగ్గింది. ఇక్కడ వరి గత ఏడాది 69,827 ఎకరాల్లో నాటితే ఈ ఏడాది అత్యల్పంగా 10,417 ఎకరాల్లోనే నాటారు. వాటికీ నీరందక రైతులు నానా కష్టాలు పడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం నాయినోనిపల్లిలో నీరందక ఓ రైతు వరి పంటను ఈ నెల 10న గొర్రెల మేతకు వదిలేశాడు. ఇదే మండలంలోని యారోనిపల్లి గ్రామంలో పంటను కాపాడుకునేందుకు ఓ రైతు ట్యాంకర్‌తో నీటిని అందిస్తున్నాడు. బోర్ల కింద పరిస్థితి ఇలా ఉండగా.. జూరాల, నెట్టెంపాడు ప్రాజెక్టుల కింద క్రాప్ హాలిడే ప్రకటించారు. ధరూరు మండలంలో పలువురు రైతులు బోర్ల పైపులను 300 అడుగుల నుంచి 400 అడుగుల వరకు పెంచుతూ పంటలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.



వట్టి పోయిన నారాయణపేట జిల్లాలోని భూతూర్పార్ రిజర్వాయర్

అడుగంటిన రిజర్వాయర్లు

నారాయణపేట జిల్లాలో గత ఫిబ్రవరిలో భూగర్భ జల్లాలు 7.74 మీటర్ల లోతుకు పడిపోయాయి. జిల్లాలోని సంగంబండ రిజర్వాయర్‌లో నీటి మట్టం పూర్తిగా పడి పోయింది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 3.317 టీఎంసీలు కాగా, ప్రస్తుతం రిజర్వాయర్‌లో 0.89 టీఎంసీలు మాత్రమే నీరు ఉంది. రిజర్వాయర్ ఆయకట్టు సామర్థ్యం 68,200 ఎకరాలు కాగా.. నీటి మట్టం పడి పోవడంతో కాల్వల కింద 50 ఎకరాల్లోనే వరి సాగు చేశారు. ప్రస్తుతం రిజర్వాయర్ నుంచి నీరు అందకపోవడంతో రైతులు బోర్ల నీటిని అందిస్తూ, పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. పలు చోట్ల పంట నెర్రెలు బారింది. కర్ణాటక ఎగువ ప్రాంతం నుంచి వరద రాకపోవడంతో కృష్ణానదిలో నీరుతగ్గి, గోప్లాపూర్ రిజర్వాయర్ నుంచి బ్యాక్ వాటర్ మళ్లించక పోవడంతో సంగంబండ నీటిమట్టం పూర్తిగా అడుగంటింది. భూతూర్పార్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి మట్టం 1.313 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం నీటిమట్టం పడిపోయి 0.02614 ఉంది. దీని ఆయకట్టు 46,850 ఎకరాలు కాగా, 20 వేల ఎకరాల్లో సాగు చేసిన వరికి బోర్ల ద్వారా నీరందిస్తున్నారు. బోర్లలో నీటిమట్టం తగ్గడంతో పంట చేతికందే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భీమా నది పూర్తిగా ఎండి పోవడంతో సుకుమార్ లింగంపల్లి, కుసుమూర్తి, తంగడిగి గ్రామాల్లో నది పరివాహక ప్రాంతాల్లో వేసిన వరి పంట ఎండుతోంది.



జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం మల్‌దొడ్డిలో నీరులేక ఎండిన వరి పైరు



నెట్టెంపాడులో ఎండిన బత్తాయి తోట

పంట ఎండుముఖం పట్టింది

మూడెకరాలను కౌలుకు తీసుకుని వరి నాటాను. చేతికొచ్చిన పంట నీరు లేకపోవడంతో ఎండుముఖం పట్టింది. ఎరువులతో పాటు, పురుగు మందులకు సుమారు రూ.లక్ష వరకు ఖర్చు అయ్యింది. చేతికొచ్చిన పంట ఎండి పోవడంతో ఏం చేయాలో దిక్కు తోచడం లేదు.

- హనుమంతు, రైతు, ధరూరు

మూడు బోర్లు వేసినా చుక్క నీరు రాలేదు



ఐదెకరాల్లో వరితో పాటు, చీని తోటను సాగు చేశాను. పంటలను కాపాడుకునేందుకు మూడు బోర్లు వేసినా చుక్క నీరు పడలేదు. గతంలో ఉన్న బోర్లు కూడా ఎండు ముఖం పట్టాయి. చేతికొచ్చిన పంటలను ఎలా కాపాడుకోవాలో అర్థం కావడం లేదు. సుమారు రూ.మూడు లక్షలకు పైగా నష్టం వాటిల్లింది.

- సుధాకర్, రైతు, నెట్టెంపాడు

నీటి పొదుపుతోనే పంటల రక్షణ



వరి సాగు చేసిన రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి. ప్రస్తుతం పొలంలో ఇంచుమందం నీటిని పెట్టుకుంటే సరిపోతుంది. నీరు ఉన్నాయని అవసరానికి మించి నాలుగు ఈంచుల వరకు పెట్టి నీటిని వృథా చేయొద్దు. అవసరం లేకపోయినా నీరు అధికంగా పెట్టడంతో పైరులో పిలకలు రావు. గింజ గట్టిపడే సమయం, పొట్టకొచ్చిన సమయంలో రెండు ఇంచుల నీరు పెట్టుకోవాలి.

- బి.వెంకటేశ్, జిల్లా వ్యవసాయాధికారి

తగ్గనున్న దిగుబడి

ఎండాకాలం ప్రారంభంలోనే మహబూబ్‌నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. జిల్లాలో 2023 జనవరి నాటికి 6.36 మీటర్ల లోతులో భూగర్భ జలాలు ఉంటే.. 2024 జనవరిలో 8.88 మీటర్ల లోతుకు నీళ్లు పడిపోయాయి. దాంతో బోర్లలో నీరు తగ్గి, పంటలు ఎండుతున్నాయి. వరి ఏప్రిల్, మే నెలల్లో కోతకు వస్తుంది, ముందుగా నాటేసిన చోట మార్చి చివరినాటికి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ దశలోనే పంటకు నీరు ఎక్కువగా అవసరం ఉంటుంది. ఇప్పుడు నీరందకుంటే గింజ తాలు పట్టి, దిగుబడి తగ్గుతుంది.

పునరావాస గ్రామాలకు..
న్యాయం చేస్తాం

» డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్
» సంగంబండ వద్ద ప్రజాదీవెన సభ



సంగం బండ వద్ద పూజలు చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్; చిత్రంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు

మక్తల్, మార్చి 13: నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నేరడ్‌గం, సంగంబండ, భూతూర్పార్, అనుగొండ, దాదన్‌పల్లి, అంకెన్‌పల్లి పునరావాస గ్రామాల నిర్వాసితులకు న్యాయం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. బుధవారం మక్తల్ మండలంలోని సంగంబండ గ్రామ సమీపంలో నిర్వహించిన ప్రజాదీవెన సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంగంబండ వద్ద 400ల మీటర్ల బండ రాయిని తొలగించకుండా రైతుల జీవితాలతో చెలగాటం ఆడిందన్నారు. త్వరలో ఈ బండరాయిని తొలగించి, దాసర్‌పల్లి, చందాపూర్, తిర్లపురం, మాగనూరు మండలంలోని ఓబ్లాపూర్, పెగడబండ, అడవి సత్యవార్, మాగనూరు తదితర గ్రామాల 10 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. 19 ఏళ్ల కలను నెరవేర్చి, రైతుల కళ్లలో ఆనందం చూడబోతున్నామన్నారు. సంగంబండ నిర్వాసితులకు డబ్బులు ఇవ్వకుండా గ్రామస్థులను మోసం చేశారన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచందర్‌రెడ్డి చొరవతో సంగంబండకు రూ.12 కోట్లు మంజూరు చేశామన్నారు. రాబోయే రోజుల్లో మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో గృహజ్యోతి, మహాలక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్లు, 500లకే గ్యాస్ సిలిండర్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 16 కులాలకు కార్పొరేషన్‌లను ఏర్పాటు చేశామన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి: వాకిటి శ్రీహరి

రాష్ట్రంలో అత్యంత వెనుకబాటుకు గురైన ఉమ్మడి పాలమూరు జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మక్తల్ నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. ఇసుక, ఒండ్రు మట్టి, మొరం అక్రమంగా తరలించి, సొమ్ము చేసుకున్నారన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, మాగనూరు, కృష్ణ, నర్వ ఎత్తిపోతల పథకాలు మూతపడి ఏళ్ల గడస్తున్నాయన్నారు. ఆ పథకాలు తిరిగి పని చేసేలా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రూ.మూడు వేల కోట్లు ఇవ్వనున్నారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ వనజమ్మ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్‌రెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన ప్రజలు

అరుణకే బీజేపీ టికెట్

» ఎట్టకేలకు మహబూబ్‌నగర్ స్థానాన్ని ఖరారు చేసిన అధిష్ఠానం
» పాలమూరులో వేడెక్కనున్న రాజకీయం



మహబూబ్‌నగర్, మార్చి 13: మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీజేపీ టికెట్‌పై సస్పెన్స్ వీడింది. కొద్ది రోజులుగా టికెట్ రేసులో నువ్వా.. నేనా? అన్నట్లు సాగిన పోరులో చివరకు ఆ పార్టీ అధిష్ఠానం పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పేరును ఖరారు చేసింది. రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం, ఉమ్మడి పాలమూరు జిల్లాలో బలమైన నాయకురాలిగా గుర్తింపు ఉన్న ఆమెను మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి పోటీ చేసేందుకు ఖరారు చేయడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డిని, బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి పేర్లను ప్రకటించగా, తాజాగా బీజేపీ కూడా అభ్యర్థిని ప్రకటించడంతో ఇక రసవత్తర రాజకీయాలకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ వేదిక కానుంది. బీజేపీ టికెట్ కోసం డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డితోపాటు సీనియర్ నాయకుడు శాంతకుమార్‌లు కొద్ది రోజులుగా గట్టి ప్రయత్నాలే చేశారు. అరుణకు టికెట్ రావడంతో మిగతా ఇద్దరు ఏవిధంగా స్పందిస్తారోనన్న చర్చ సాగుతోంది.

నాలుగోసారి బరిలో

డీకే అరుణ మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి నాలుగోసారి పోటీ చేయనున్నారు. 1996లో మొదటిసారి టీడీపీ నుంచి మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసి, రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ ఎన్నికల్లో మల్లిఖార్జున్ చేతిలో 3,700 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఆ తరువాత 1998లో కాంగ్రెస్ నుంచి మరోమారు పోటీ చేసి ఓటమి పొందారు. జడ్పీ చైర్‌పర్సన్ కోసం బరిలో దిగిన ఆమె పాన్‌గల్ నుంచి జడ్పీటీసీగా పోటీ చేసి, గెలుపొందారు. తరువాత 2004లో గద్వాల అసెంబ్లీ నుంచి సమాజ్‌వాది పార్టీ గుర్తుపై పోటీ చేసి, భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2009లో మరోసారి అసెంబ్లీకి పోటీ చేసి, గెలుపొంది వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆ తరువాత రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి కేబినెట్‌లోనూ మంత్రిగా కొనసాగారు. 2014లో మరోమారు ఎమ్మెల్యేగా గెలిచి, హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత కాంగ్రెస్‌ను వీడి.. బీజేపీలో చేరారు. 2019లో మహబూబ్‌నగర్ లోక్‌సభ స్థానానికి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమిని చవి చూశారు. ఇప్పుడు నాలుగోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

చేరికలను ప్రోత్సహిస్తూ..

బీజేపీలో చేరిన కొద్ది రోజుల్లోనే పార్టీ ఆమెను జాతీయ ఉపాధ్యక్షురాలిగా నియమించింది. ఇప్పటికీ అదే పదవిలో కొనసాగుతున్నారు. పార్టీలో చేరిన నాటినుంచి ఉమ్మడి జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీకి బలం చేకూర్చేలా పలువురు కీలక నాయకులను చేర్పించడంలో క్రియాశీలకంగా పనిచేశారు. ఇటీవల ఎంపీ రాములును పార్టీలో చేర్పించడం, వనపర్తి జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కుడిభుజంగా ఉన్న జక్కారఘునందన్‌రెడ్డిలకు బీజేపీ కండువా కప్పించారు. ఇటీవల విజయ సంకల్పయాత్రను అరుణమ్మ ఆధ్వర్యంలోనే చేపట్టారు. వీటన్నింటినీ గమనించిన పార్టీ పెద్దలు అరుణమ్మకే టికెట్ ఖరారు చేయడంతో పార్టీలో ఆమె అభిమానులు, కార్యకర్తలు సంబురాలు చేసుకుంటున్నారు. మూడు 'ప్రధాన' పార్టీలు అభ్యర్థులను ప్రకటించడంతో మహబూబ్‌నగర్ లోక్‌సభలో బిగ్‌ఫైట్ జరగనుంది. పార్టీలో, ఉమ్మడి రాజకీయాలలో ఫైర్‌బ్రాండ్‌గా అరుణమ్మకు పేరుంది. ఈ ఎన్నికలను అటు కాంగ్రెస్, ఇటు బీజేపీలు ప్రతిష్ఠాత్మంగా తీసుకోనున్నాయి. ఒకవైపు సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మరోవైపు జాతీయ ఉపాధ్యక్షురాలు పోటీలో ఉండటంతో మహబూబ్‌నగర్ రాజకీయం హీటెక్కుతోంది.

ప్రొఫైల్

పేరు : డీకే అరుణ
పుట్టిన తేదీ: మే4,1960
భర్త: డీకే భరతసింహారెడ్డి (మాజీ ఎమ్మెల్యే)
పిల్లలు: ముగ్గురు అమ్మాయిలు
స్వగ్రామం: గద్వాల
తండ్రి: చిట్టెం నర్సిరెడ్డి(మాజీ ఎమ్మెల్యే)
రాజకీయ నేపథ్యం: 2004, 2009, 2014లో గద్వాల ఎమ్మెల్యే(2009లో మంత్రిగా పని చేశారు)
ప్రస్తుత హోదా: బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాఝ్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	పివిఆర్ ఎస్‌2 నోవు - మల్లాపూర్ 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
పివిఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35	స్కైమాల్ - సనత్‌నగర్ 1.00PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినీటౌన్ - మియాపూర్ 1.45PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
పివిఆర్ పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM	Cinepolis సుధా - శాలిబండ 1.40PM		మూవీమ్యాక్స్ - మౌలాలి
పివిఆర్ ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35
పివిఆర్ అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20		
	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30		

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీకృష్ణ క.మం - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ 70 - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
బాలాజీ ఎ/సి - ములుగు
వెంకటేశ్వర 70 - చేర్యాల
మోహన్ 70 - కేసముద్రం
సూర్య క.మం. - నెక్కొండ
మోహనరంగ - పసర
లక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
దుర్గ 70 ఎ/సి - బోనకల్

ఖమ్మం
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం

సాయిబాలాజీ - సత్తుపల్లి
సీతారామ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
వెంకటరామ 70 - తల్లాడ
వాసవి 70ఎంఎం - మధిర
శివం 70 ఎ/సి - సారపాక
బాలాజీ - కల్లూరు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - అశ్వరావుపేట

కరీంనగర్
శివ - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సంగీత 70 - పెద్దపల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
చంద్ర 70 - ధర్మపురి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
ఎస్.ఆర్ సినిమాస్ - మంథని

నిజామాబాద్
దేవి 70 - నిజామాబాద్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్కుంద
శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
బృందావన్ - ఆర్మూర్
రామప్రతాప్ - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - గద్వాల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
మనోహర్ - నారాయణపేట్
సాయిరాం 70 - అచ్చంపేట్

రామకృష్ణ 70 - షాద్‌నగర్
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
వనయాంబ - ముక్తిపాడు
భువనేశ్వరి 70 - ఐజా
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస 70 - కడ్తల్
రమణ - నాగర్‌కర్నూల్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
ఈశ్వర్ మూవీ - సూర్యాపేట
తిరుమల - సూర్యాపేట
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
విష్ణురాం ఎ/సి - కోదాడ
సుజన ఎ/సి - చిట్యాల
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ

శ్రీనివాస - చౌటుప్పల్
లక్ష్మి 70ఎంఎం - మాల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
వసుంధర - భువనగిరి
పద్మావతి - దామరచర్ల
వెంకటరమణ - నేరేడుచర్ల
విజయలక్ష్మి - నాంపల్లి
వెంకటేశ్వర 70 - కోదాడ
అంజిరెడ్డి 70 - ఆలియా
వెంకటేశ్వర 70 - వలిగొండ

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
మహానంది - లక్సెట్టిపేట
కమల ఎ/సి - భైంసా
శ్రీనివాస - చెన్నూర్
వెంకటేశ్వర - మంచిర్యాల
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సాయిదత్త - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మోహన్ - జహీరాబాద్
తిరుమల ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీతిరుమల ఎ/సి - తాండూరు
శారద ఎ/సి - పరిగి
మణికంఠ - చేవెళ్ల

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
శరణబసవేశ్వర - సింధనూర్
లక్ష్మి 70ఎంఎం - దేశాయిక్యాంప్
చంద్రహాస్ 70 - గంగావతి
స్మార్ట్‌మూవీస్ - సిరుగుప్ప జంక్షన్

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
పివిఆర్ పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
పివిఆర్ పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.10am

పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
పివిఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్	పివిఆర్ ఎస్‌2 నోవు - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM	తాఝ్బూరి - ఇసిఐఎల్ 2.00PM
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
పివిఆర్ ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
పివిఆర్ ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
పివిఆర్ గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
పివిఆర్ ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
పివిఆర్ పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
పివిఆర్ పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
పివిఆర్ ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
పివిఆర్ అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
పివిఆర్ ఎస్‌2 నోవు - మల్లాపూర్ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.00,6.00
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.50pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 1.30pm
సుధా - శాలిబండ 8.05pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్‌2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జెఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యాపేట	జిహెచ్‌చఆర్ - కోదాడ
			మీరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30


PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్‌2 నోవు - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.20am
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరామా 70 - వరంగల్	శివసాయి 70ఎంఎం - [illegible]	రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్	ఉదయశ్రీ 70 - భూపాలపల్లి	వెంకటేశ్వర 70 - తిరుమలగిరి
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	మ.అశోక 70 - గోదావరిఖని	వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ల	అంజిరెడ్డి 70ఎంఎం - చౌటుప్పల్	తిరుమల 70ఎంఎం - పాలకుర్తి
సినీమ్యాక్స్ 70ఎంఎం - నల్గొండ	వరలక్ష్మి 70ఎంఎం - కొత్తగూడెం	భవాని 70ఎంఎం - పరిగి	భవాని 70ఎంఎం - కాజీపేట	లక్ష్మి 70ఎంఎం ఎ/సి - కోరుట్ల
సీతారామ 70ఎంఎం - [illegible]	వెంకటరామా 70ఎంఎం - [illegible]	అలంకార్ ఎ/సి - [illegible]	శాంతి 70ఎంఎం - [illegible]	జ్యోతి ఎ/సి - సదాశివపేట
శ్రీనివాస 70ఎంఎం - వనపర్తి	తార 70ఎంఎం ఎ/సి - పాల్వంచ	అశ్విని 70ఎంఎం - తొర్రూర్	తిరుమల 70ఎంఎం - ములుగు	వెంకటలక్ష్మి ఎ/సి - అచ్చంపేట
వెంకటేశ్వర 70ఎంఎం - కరీంనగర్		అన్నపూర్ణ 70ఎంఎం - జమ్మికుంట		

SRI VIJAYA FILMS

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25	ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40	ఎస్‌2 నోవు - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50	స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10	సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10	సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10	సినీటౌన్ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00	సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	లక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.15,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
తాఝ్బూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	లక్ష్మి క.మం 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రేపటి నుండి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
తాఝ్బూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సూపర్ 70ఎంఎం - బాలాపూర్
	ముకుంద్ - మేడ్చల్

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05	సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00	సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.10,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.10,4.50,11.05	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.55,1.35,7.30,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30,10.10	షా షహెన్‌షా - చింతల్ 2.15pm
ఎస్‌2 నోవు - మల్లాపూర్ 10.00,4.15,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.15,4.20,7.35,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,4.20,7.35,10.50		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.30,7.30,10.20

[illegible] కాంప్లెక్స్ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	రేపటి నుండి
ఎస్‌2 - వరంగల్	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యాపేట	వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
తిరుమల - ఖమ్మం	వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ	విష్ణురాం సినిమాస్ - కోదాడ	వెంకటేశ్వర 70ఎంఎం - సిద్దిపేట
దేవి - నిజామాబాద్	శ్రీదేవి - హన్మకొండ	శ్రీనివాస - గోదావరిఖని	వి.శాంతి 70ఎంఎం - కామారెడ్డి
రేఖా - [illegible]	జెమిని - మంచిర్యాల	బాలాజీ - జగిత్యాల	అశోక 70ఎంఎం - హన్మకొండ
వేణు మాల్ - నిజామాబాద్	సినిమాస్ - గద్వాల్	కృష్ణ క.మం - జనగాం	నటరాజ్ 70ఎంఎం - సిరిసిల్ల
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్	సాయికృష్ణ 70ఎంఎం - [illegible]
		మీరజ్ - రాయచూర్	

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాఝ్బూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM	సినిమాస్ - బాలానగర్ 1.50PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM	INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.40PM	సినిమాస్ - చందానగర్ 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM	INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM	సినీటౌన్ - మియాపూర్ 2.00PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM	మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM	సుధా - శాలిబండ 12.00PM	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.30PM
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.05PM	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM	స్కైమాల్ - సనత్‌నగర్ 2.15PM
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.15PM	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM	టివోలి - సికింద్రాబాద్ 1.00PM
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 1.45PM	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00AM	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 4.00PM
PVR ఎస్‌2 నోవు - మల్లాపూర్ 7.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.35PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25PM	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్‌2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జెఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యాపేట	జిహెచ్‌చఆర్ - కోదాడ
			మీరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
తాఝ్బూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM	11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్‌2 నోవు - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూరు	నారాయణ 70 - హుసన్‌పర్తి	రాజశ్రీ 70 - రాయికల్
తిరందాస్ 70 - కరీంనగర్	నేషనల్ 70 - కల్వకుర్తి	తారా 70 - మోత్కూర్	శ్రీకృష్ణ 70 - మర్పల్లి
నటరాజ్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - చొప్పదండి	శాంతామహల్ - తాండూర్	హరిహర - జమ్మికుంట
శ్రీనివాస 70ఎంఎం - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట	జయ డీలక్స్ - పరకాల	సత్యలక్ష్మి - అచ్చంపేట
అలంకార్ - సూర్యాపేట	శ్రీనివాస 70 - వనపర్తి	సాయిదత్త 70 - మెదక్	భారతీయ క.మం - వర్ధన్నపేట
	రుబీనా 70 - కారేపల్లి	సినీమ్యాక్స్ - జహీరాబాద్	అమర్ ఎ/సి - గంగావతి

NAVODAYA PICTURES 9505093322, 9848028739

'పది' విద్యార్థులకు అందుబాటులో బస్సులు

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 13 : పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు టీఎస్ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని ఆర్ఎం శ్రీదేవి తెలిపారు. ఆర్టీసీ ఉమ్మడి మహబూబ్‌నగర్ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు అందుబాటులో నడుపనున్నట్లు తెలిపారు. పరీక్షలు రాసే బాలికలు తమ ఆధార్ కార్డు కండక్టర్‌కు చూపించి జీరో టికెట్ తీసుకోవాలని సూచించారు. బాలురు కూడా హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా రూట్ పాస్, స్టూడెంట్ బస్సుపాస్‌ను కండక్టర్‌కు చూపించి వారి పరీక్ష కేంద్రం వరకు ఉచిత ప్రయాణం చేయొచ్చని తెలిపారు. సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు పాండునాయక్ ప్రాతినిథ్యం


పాండునాయక్ (ఫైల్)

మహబూబ్‌నగర్ న్యూటౌన్, మార్చి 13 : బీహార్ రాష్ట్రంలో ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు జరిగే 43వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో జిల్లాకు చెందిన పాండునాయక్ ప్రాతినిథ్యం వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్ బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. గత నెలలో సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాండునాయక్ మహబూబ్‌నగర్ జిల్లా జట్టు తరుపున ఆడి ప్రతిభ కనబర్చినట్లు పేర్కొన్నారు. పాండునాయక్ అడ్డాకుల మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. విద్యార్థి ఎంపికపై అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, అంతర్జాతీయ క్రీడాకారుడు మహేందర్‌రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మానవపాడు, మార్చి 13 : జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గాయాలపాలై పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల ఏడో తేదీన రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి గాయాలై పడి ఉండటంతో 108లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతున్న వ్యక్తి బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. వ్యక్తి రాయలసీమ ప్రాంతానికి చెందిన వాడై ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ ఫొటో ఉన్న బనియన్ ధరించి ఉన్నాడని, ఛాతిపై అరుణ అనే పచ్చబొట్టు, ఎడమచేతి వైపు ఓంకారం గుర్తులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మృతదేహం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉందని, సంబంధిత వ్యక్తులు రైల్వే అధికారులను సంప్రదించాలని హెచ్‌సీ కోరారు.

వ్యక్తి అదృశ్యం


లక్ష్మణాచారి (ఫైల్)

అచ్చంపేట రూరల్, మార్చి 13 : నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి అదృశ్యమైన ఘటనలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అచ్చంపేట పట్టణ ఎస్సై ఎం.రాములు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బల్మూరు మండలం గోదల్ గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మణాచారి(56) అనారోగ్యంతో బాధపడుతుండగా అతని భార్య శారదమ్మ ఈనెల 11న అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చింది. కాగా, లక్ష్మణా చారి మంగళవారం రాత్రి 12గంటల తర్వాత ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. లక్ష్మణాచారికి మతిమరుపు ఉందని అతని భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై చెప్పారు.

గుర్తు తెలియని మహిళ శవం లభ్యం

బల్మూరు, మార్చి 13 : నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం మైలారం గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైంది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మైలారం గ్రామ శివారు వ్యవసాయ పొలాల్లో కంపచెట్లల్లో శవం ఉన్నట్లు అటుగా వెళ్లిన ఓ వ్యక్తి తమకు సమాచారం అందించాడన్నారు. ఘటనా స్థలంలో శవాన్ని పరిశీలించగా పదిరోజుల క్రితం హత్య చేసినట్లు ఉందని తెలిపారు. మృతదేహం సమీపంలో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించి, అచ్చంపేట సీఐ రవీందర్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారెవరైనా ఉంటే పోలీసులకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

కారు బోల్తా.. ఇద్దరికి గాయాలు

మన్ననూర్, మార్చి 13 : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం శ్రీశైలం - హైదరాబాద్ రహదారిపై బుధవారం కారు బోల్తా పడిన ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి ఆరుగురు వ్యక్తులు కారులో శ్రీశైలంకు వెళుతున్న క్రమంలో మన్ననూరు నుంచి ఆరు కిలోమీటర్లు దాటిన తర్వాత ఘాట్ రోడ్డు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించే క్రమంలో చెట్టుకు ఢీకొని బోల్తా పడింది. ప్రమాదంలో కారు నడుపుతున్న ఏ.అజయ్‌కుమార్‌తో పాటు, ఎల్.అజయ్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న 108 సిబ్బంది మల్లేష్, బషీర్‌లు ఘటనా స్థలానికి చేరుకొని ఇద్దరు యువకులకు ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం వాహనంలో మన్ననూరు పీహెచ్‌సీకి తరలించారు. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలించారు.

తగ్గుతున్న ఉల్లి ధర

- కళకళలాడుతున్న మార్కెట్‌యార్డు
- నిరాశలో రైతులు
- గరిష్ఠంగా రూ.1550
- కనిష్ఠంగా రూ.700


ఉల్లిని వేలం వేస్తున్న వ్యాపారులు

దేవరకద్ర, మార్చి 13 : ఒకప్పుడు ఉల్లిని కోస్తేనే కాదు.. ధర విన్నా కళ్లల్లో నీళ్లు తిరిగేవి. అలాంటిది ఇప్పుడు రైతుల కళ్లల్లో ఉల్లి ధర కన్నీరు తెస్తోంది. గతేడాది డిసెంబర్‌లో ఉల్లి ధర పెరగగా రైతు వద్ద దిగుబడి లేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు దిగుబడులు పెద్ద మొత్తంలో వస్తున్నా ధరలు మాత్రం పెరగడం లేదు. రెండు నెలల నుంచి ఉల్లి ధర వంద రూపాయలకు అటు ఇటుగా నమోదవుతున్నాయి. గరిష్ఠ ధర వచ్చిన రైతులకు కొంతవరకు లాభాలు వస్తుండగా, కనిష్ఠ ధర వస్తున్న రైతులు నష్టాలను భరించక తప్పడం లేదు. పెట్టిన పెట్టుబడులు రాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన ఉల్లిని విక్రయించేందుకు బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చారు. ఉల్లి రాకతో వ్యవసాయ మార్కెట్‌యార్డు కళకళలాడుతోంది. యార్డులో రోజు రోజుకు అన్ని సరుకుల ధరలు పెరుగుతున్నా ఉల్లి ధరలు మాత్రం పెరగడం లేదు. మార్కెట్‌లో జరిగిన లావాదేవీల్లో ఉల్లి ధర రోజురోజుకు తగ్గుముఖం పడుతోంది. వ్యాపారులు నిర్వహించిన వేలంలో గరిష్ఠంగా రూ.1550, కనిష్ఠంగా రూ.700 ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి ఎల్లయ్య తెలిపారు. ప్రస్తుతం సీజన్ కావడంతో మార్కెట్‌కు ఉల్లి పెద్ద మొత్తంలో వస్తోందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్‌కు వచ్చిన ఉల్లిలో తెల్లగా ఉన్న గడ్డకు కొంతవరకు డిమాండ్ ఉండగా, ఇక ఎర్ర ఉల్లిని కొనేవారు కరువయ్యారు. విత్తనాలు కొనే సమయంలో ఉల్లి రకం ఎలా ఉంటుందో తెలియని రైతులు దిగుబడులు వచ్చాక నెత్తిన చేతులు పెట్టుకుంటున్నారు. వ్యాపారులు, చిరు వ్యాపారులు ఎక్కువగా ఎర్ర ఉల్లిని కొనుగోలు చేశారు. మార్కెట్‌కు 465 క్వింటాళ్ల ఉల్లి అమ్మకానికి వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి ఎల్లయ్య తెలిపారు.

పెరిగిన దిగుమతులు

కాగా, కర్నూల్, హైదరాబాద్ మార్కెట్‌లకు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వందలాది లారీల ఉల్లి దిగుమతులు వచ్చిన కారణంగా ధరలు పడిపోయాయని వ్యాపారులు అంటున్నారు. బయట నుంచి వచ్చే ఉల్లి ధర కన్నా మన మార్కెట్‌లో రూ.200 నుంచి రూ.300 వరకు ఎక్కువగా ఉందని వారు పేర్కొన్నారు.

19న తెలంగాణ కామర్స్ ఫెస్ట్

- పీయూలో ఫెస్ట్‌కు సంబంధించిన బ్రోచర్ విడుదల


తెలంగాణ కామర్స్ ఫెస్ట్‌కు సంబంధించిన బ్రోచర్స్‌ను విడుదల చేస్తున్న పీయూ వీసీ ప్రొఫెసర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్ రాథోడ్, కామర్స్ విభాగం అధికారులు

పాలమూరు యూనివర్సిటీ, మార్చి 13 : పాలమూరు యూనివర్సిటీలో ఈనెల 19న తెలంగాణ కామర్స్ అసోసియేషన్, పీయూ కామర్స్ విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ కామర్స్ ఫెస్ట్ ప్రేరణ నిర్వహించనున్నట్లు కామర్స్ విభాగాధిపతి డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. కామర్స్ ఫెస్ట్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన బుధవారం పీయూ వీసీ ప్రొఫెసర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్ రాథోడ్‌తో కలిసి విడుదల చేశారు. ఫెస్ట్ కార్యక్రమంలో వ్యాసరచన, రంగోలి, బిజినెస్ క్విజ్, ఫేస్ పెయింటింగ్, కామర్స్ క్వేస్టా, పేపర్ ప్రజెంటేషన్, జస్ట్ మినిట్, వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, కామర్స్ అధ్యాపకులు డాక్టర్ అనురాధరెడ్డి, డాక్టర్ సురేష్, డాక్టర్ రంగప్ప, డాక్టర్ వెంకటేష్ తదితరులున్నారు.

ప్రపంచ దేశాల సరసన భారత్

భారతదేశం సాంకేతిక రంగంతో పాటు, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ ఆయా దేశాల సరసన నిలుస్తున్నదని పీయూ వీసీ ప్రొఫెసర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్ రాథోడ్ తెలిపారు. బుధవారం పీయూ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్‌లో వర్చువల్ ద్వారా సెమీ కండక్టర్స్ ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీస్ శిలాఫలకాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించగా వీసీ తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పీయూ వీసీ ప్రొఫెసర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్‌రాథోడ్ మాట్లాడుతూ మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, యువకులకు చాలా అవకాశాలు వస్తాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, పీయూ పీజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రకిరణ్, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన ద్విచక్ర వాహనం

- బస్‌షెల్టర్‌కు ఢీ..
- ఒకరు మృతి, మరొకరికి గాయాలు


నరసింహగౌడ్ (ఫైల్)

కొత్తకోట, మార్చి 13 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రాయనిపేట గ్రామ శివారు జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.

ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అప్పరాల గ్రామానికి చెందిన అక్కల నరసింహగౌడ్(45), రమేష్ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంపై బుధవారం కొత్తకోట నుంచి సొంత గ్రామానికి వెళ్తుండగా రాయనిపేట గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి బస్‌షెల్టర్‌ను ఢీకొన్నారు. ప్రమాదంలో నరసింహగౌడ్ తలకు బలమైన దెబ్బ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రమేష్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. తన నియోజకవర్గంలోని తోమాలపల్లి గ్రామం నుంచి కొత్తకోట మీదుగా వస్తుండగా ప్రమాదాన్ని చూసి తన కాన్వాయ్‌ను ఆపారు. క్షతగాత్రులను పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన రమేష్‌ను చికిత్స నిమిత్తం తన వాహనంలో వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

మహిళను ఢీకొన్న బైక్.. ముగ్గురికి గాయాలు

గోపాల్‌పేట : రోడ్డు దాటే క్రమంలో వేగంగా వచ్చిన బైక్ మహిళను ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలైన ఘటన వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాన్‌గల్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ నగదు తీసుకునేందు కోసం మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు వద్దకు వెళ్లి రోడ్డును దాటుతుండగా, మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు బైక్‌పై వేగంగా వస్తూ ఆమెను ఢీకొన్నారు. ప్రమాదంలో మహిళతో పాటు, బైక్ వెనుక సీటుపై కూర్చున్న యువకుడికి తీవ్ర గాయాలు కాగా, బైక్ నడుపుతున్న మరో యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. అటుగా వస్తున్న ఎస్సై హరిప్రసాద్ గాయపడిన వారిని స్థానిక ఆరోగ్య కేంద్రానికి ఆటోలో పంపించారు. మహిళను చికిత్స నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కాంగ్రెస్‌లో చేరిన ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

కందనూలు, మార్చి 13 : నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు, ఓ కోఆప్షన్ సభ్యుడు, పలువురు సీనియర్ నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ అప్పల ఇందిర, 4వ కౌన్సిలర్ జాజాల జ్యోతి, 7వ వార్డు కౌన్సిలర్ కాకనూరి నాగమ్మ, 9వ వార్డు కౌన్సిలర్ కొండూరు లలిత, 10వ వార్డు కౌన్సిలర్ బాదం సునీత, 20వ వార్డు కౌన్సిలర్ పద్మమ్మ, 19వ వార్డు కౌన్సిలర్ బచ్చన్న యాదవ్‌తో పాటు మునిసిపల్ కోఆప్షన్ సభ్యుడు నరసింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాదం నరేందర్, మాజీ వార్డు సభ్యులు పాండుచారి, ఎండబెట్ల శ్రీనివాస్‌తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు. పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కారాజ్‌కుమార్‌రెడ్డి, కావలి శ్రీనివాస్, ఎండి.నిజామ్, సునేంద్రకుమార్ నాయకులు కొత్త బలరాం తదితరులు పాల్గొన్నారు.

గృహిణి ఆత్మహత్య


సరిత (ఫైల్)

కొత్తకోట, మార్చి 13 : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ముమ్మళపల్లి గ్రామంలో ఓ గృహిణి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సరిత (25) ఇద్దరు పిల్లలతో పాటు, భర్త, అత్తమామ ఇటిక్యాల మండలం జల్లపూర్‌లో జరుగుతున్న బంధువుల పెళ్లికి బుధవారం ఉదయం వెళ్లిపోయారు. తనను ఒక్కదానిని ఇంట్లో వదిలేసి అందరూ పెళ్లికి వెళ్లడంతో మనస్తాపం చెందిన ఆమె మధ్యాహ్న సమయంలో ఉరి వేసుకొంది. పక్కింటివారు ఆమెను పిలిచినా పలుకకపోవడంతో అనుమానం వచ్చి ఇల్లు తెరిచి చూశారు. ఉయ్యాల కొండ్లకు తాడుతో ఉరి వేసుకున్న ఆమెను చూసి చుట్టుపక్కల వారి సహాయంతో మృతదేహాన్ని కిందకు దించారు. వెంటనే భర్త మారుతి, అత్తమామలకు సమాచారం ఇచ్చారు. సరిత తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

యువతి ఆత్మహత్యాయత్నం

పెద్దకొత్తపల్లి, మార్చి 13 : కుటుంబ కలహాల వల్ల ఓ యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగింది. ఇందుకు సంబంధించి బాధితురాలు, హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లి గ్రామానికి చెందిన గుంటి శివలీలను ఆమె అన్న గుంటి సుధాకర్, అతని భార్య గుంటి నవీన, గుంటి శేఖర్, భార్య జయమ్మలు కలిసి పాత గొడవలు మనసులో పెట్టుకుని నానా బూతులు తిట్టి, జుట్టు పట్టుకొని ఇంట్లో నుంచి రోడ్డుపైకి ఈడ్చుకుంటూ వచ్చి కడుపులో తన్నుతూ దాడి చేశారని తెలిపారు. అంతేకాకుండా చంపుతామంటూ బెదిరిస్తూ అడ్డొచ్చిన శివలీల అమ్మ లక్ష్మీదేవమ్మపై కూడా దాడి చేసి గాయపర్చారన్నారు. దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పడంతో గుంటి శివలీల వెంటనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో కుటుంబ సభ్యులు, పోలీసులు వెంటనే 108లో చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శివలీలపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రాంచంద్రయ్య తెలిపారు.

పులి దాడిలో ఎద్దు మృతి


పులిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న అటవీ శాఖ సిబ్బంది

దోమలపెంట, మార్చి 13 : నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతం అమ్రాబాద్ అభయారణ్యం దోమలపెంట రేంజ్ పరిధిలోని సార్లపల్లి సౌత్ బీట్‌లో మంగళవారం పశువుల మందపై పెద్ద పులి దాడి చేసి ఎద్దును చంపి వేసినట్లు రైతు మండ్లి ఈరయ్య అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దోమలపెంట ఎఫ్ఆర్‌వో గురుప్రసాద్ ఆదేశం మేరకు బుధవారం ఎఫ్‌బీవో ముత్యాలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. పులి దాడిలో ఎద్దు మృతి చెందినట్లు నిర్ధారణ చేసి పంచనామా నిర్వహించారు. పులిని గుర్తించేందుకు ఘటనా స్థలంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని ఎఫ్‌బీవో ముత్యాలు పేర్కొన్నారు. పంచనామా నివేదికను పైఅధికారులకు అందిస్తామని, రైతుకు అటవీశాఖ తరుపున నష్టపరిహారం అందిస్తామని అధికారులు తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ రూ.40వేలు ఉంటుందని రైతు ఈరయ్య పేర్కొన్నాడు.

కర్ణాటక మద్యం పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు


పట్టుకున్న కర్ణాటక మద్యంతో పాటు, నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ అధికారులు

గద్వాల క్రైం, మార్చి 13 : కర్ణాటక నుంచి తెలంగాణకు తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ గణపతిరెడ్డి బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లాలోని అయిజ మండలం కుట్కనూరు గ్రామ శివారులో మంగళవారం రాత్రి ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనాలపై కర్ణాటక మద్యం తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. కర్నూల్‌కు చెందిన కుర్వమల్లేష్, కుర్వరాముడు ఇద్దరు రెండు వాహనాలపై కర్ణాటక రాష్ట్రానికి చెందిన 25.92 లీటర్ల ఒరిజనల్ చాయిస్ మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని, స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు వెంకటేష్, నాగరాజు, కానిస్టేబుల్స్ మహేష్, వేణు, శేఖర్, రాజు తదితరులున్నారు.

భూమి రిజిస్ట్రేషన్‌పై కేసు నమోదు

జడ్చర్ల, మార్చి 13 : మోసపూరితంగా సంతకాలు చేయించుకుని భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడంటూ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం దాసరి సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జడ్చర్ల ఎస్సై శివానంద్ తెలిపారు. గ్రామ శివారులోని సరోజ స్వంత పొలంలో కూలీ పనులకు వచ్చిన కూలీలకు ఓ అనాధ బాబు కనిపించడంతో ఆ బాబును తీసుకువచ్చి తన తల్లి దాసరి అనసూయమ్మకు ఇచ్చారు. ఆ బాబుకు శ్రీనివాసులు అని పేరుపెట్టి తనతో పాటు పెంచుకుందని దాసరి సరోజ ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. పది సంవత్సరాల క్రితం తన తల్లిదండ్రులు మృతి చెందారని, తన తల్లి అనసూయమ్మ పేరుపై నాలుగెకరాల 28 గుంటల భూమి ఉందని, ఆ భూమిని తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయిస్తానని మోసపూరితంగా తనతో సంతకాలు తీసుకుని, తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఫిర్యాదులో పేర్కొందని వివరించారు. మోసపూరితంగా భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న విషయంపై ప్రశ్నిస్తే చంపేస్తానంటూ బెదిరిస్తున్నాడని, న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కర్రతో బండి చక్రం

గడియారం, సీసా లోపల ఐన్‌స్టీన్ చిత్రం


పెద్దకొత్తపల్లి, మార్చి 13 : కర్రతో బండి చక్రం, కర్రతో గడియారం తయారీ, సీసా లోపలి ఉపరితలంపై ఐన్‌స్టీన్ చిత్రం వేసినట్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అవార్డు గ్రహీత బసవోజు బ్రహ్మచారి తెలిపారు. మార్చి 14 భౌతిక శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ జయంతి, అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్రపటాలను వేసినట్లు ఆయన చెప్పారు.



కర్రతో చేసిన చక్రాలు

వివాహ వేడుకలో భారీ దొంగతనం

- 30 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లిన దుండగుడు
- సీసీ కెమెరాలో అనుమానితుడి ఆనవాళ్లు


చోరీ జరిగిన ఫంక్షన్‌హాల్‌లో ఆనవాళ్లను సేకరిస్తున్న క్లూస్‌టీం సిబ్బంది

గద్వాల క్రైం, మార్చి 13 : జోగుళాంబ గద్వాల జిల్లాను కొంతకాలంగా దొంగలు దత్తత తీసుకున్నట్లు ఉన్నది. జిల్లాలో ప్రతీరోజు ఏదో ఒక చోట దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల కంటే జిల్లా కేంద్రంలోనే ఈ ఘటనల సంఖ్య పెరిగిపోయింది. తాజాగా ఓ వివాహ వేడుకలో కూడా మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగ ఒకరు ప్రవేశించి 30 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లాలో చోటు చేసుకున్నది. ఈ ఘటనకు సంబంధించి బాధితులు, పోలీసుల కధనం మేరకు వివరాలిలా ఉన్నాయి. స్థానిక కృష్ణారోడ్‌లోని ఎస్.వీ. ఈవెంట్ హాలులో బుధవారం రాజకీయ నాయకుడు అయిన బీరెల్లి రాధాకృష్ణారెడ్డి వివాహం జరగాల్సి ఉంది. అయితే రాధాకృష్ణారెడ్డి తమ్ముడు అయిన కృష్ణవర్ధన్‌రెడ్డి, ఆయన కుటుంబం మంగళవారం రాత్రే ఫంక్షన్‌హాల్‌కు వచ్చారు. పెళ్లికని వారు తెచ్చుకున్న 30 తులాల బంగారు ఆభరణాలను ఓ బ్యాగులో ఉంచారు. మంగళవారం రాత్రి ఒంటి గంట వరకు వారు పెళ్లి కార్యక్రమాలను పూర్తిచేసుకొని నిద్రలోకి జారుకున్నారు. బుధవారం ఉదయం కృష్ణవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్ కోసం వెతకగా కనపడలేదు. దీంతో దొంగతనం జరిగినట్లు భావించి పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ ఎస్ఐ సంఘటనా స్థలానికి పరిశీలించాడు. క్లూస్‌టీంలతో వివరాలను సేకరించారు. అర్ధరాత్రి 2 గంటల తర్వాత ఓ వ్యక్తి అనుమానాస్పదంగా ఫంక్షన్‌హాల్‌లోకి ప్రవేశించి ఆ ఆభరణాలు ఉన్న సంచిని దొంగిలించి తీసుకెళుతున్నట్లు వీడియో సీసీ కెమెరాలో నమోదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

గోపాల్‌పేట, మార్చి 13 : వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం బుద్దారం గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఎస్సై హరిప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మునగాల శివానందం రావు అతని భార్య శనివారం రోజు పని నిమిత్తం హైదరాబాద్‌లోని తన చెల్లెలి ఇంటికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దుండగుడు మంగళవారం అర్ధరాత్రి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాను పగలగొట్టి నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లాడు. శివానందానికి వరుసకు బాబాయ్ అయిన పెంటయ్య గమనించి ఇంట్లో దొంగలు పడ్డారని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణ జరుగుతుండగా అదే గ్రామానికి చెందిన ఏశమోని ఆంజనేయులు బైక్‌పై అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు ఆపి అతనిని తనిఖీ చేశారు. అతని వద్దనున్న బ్యాగులో బంగారం, నగదు కనిపించాయి. ఆంజనేయులును అరెస్టు చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు పంపించారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్ వంశీ, ఆంజనేయులును అధికారులు అభినందించారు. ఘటనా స్థలాన్ని డీఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ నాగభూషణ్‌రావు, క్లూస్ టీం ఏఎస్సై రవి పరిశీలించారు.

మైసమ్మ దేవతను దర్శించుకున్న ఎంపీ


అమ్మవారి దర్శనంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి

నవాబ్‌పేట, మార్చి 13 : మండలంలోని పర్వతాపూర్ మైసమ్మ ఆలయాన్ని బుధవారం మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. స్థానిక ఎంపీపీ అనంతయ్య, సింగిల్ విండో చైర్మన్ మాడె మోని నర్సింములుతో కలిసి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఎంపీకి సన్మానం చేశారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. అంతకు ముందు వార్షికోత్సవంలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, ధ్వజారోహణం, అంకురార్పణం, కలశస్థాపణం తదితర కార్యక్రమాలు మైసమ్మ ఆలయ చైర్మన్ పాశం కృష్ణయ్య, ఈవో మదనేశ్వర్‌రెడ్డి నిర్వహించారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, ముర్గని మాధవులు, రుద్రారం కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

దివంగత సీఎం బూర్గులకు ఘన నివాళి


రామకృష్ణారావు విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న ప్రిన్సిపాల్, అలుమ్ని సభ్యులు

జడ్చర్ల, మార్చి 13 : హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు జయంతిని బుధవారం జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ అప్పియాచిన్నమ్మ, అలుమ్ని ప్రధాన కార్యదర్శి బాద్మి రవిశంకర్‌లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి విద్యాసౌకర్యం లేని కాలంలో అప్పటి ఎమ్మెల్యే కొత్తకేశవులు ఆధ్వర్యంలో బూర్గుల రామకృష్ణారావు పేరుతో జడ్చర్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడంతో ఎన్నో వేల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూనే ఉన్నారని కొనియాడారు. అనంతరం బూర్గుల విగ్రహానికి పూలమాలలు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, లెక్చరర్ విజయ్‌కుమార్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

పాలమూరు, మార్చి 13 : మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేసేందుకు కేబినెట్‌లో తీర్మానం చేసినందున బుధవారం జిల్లా కేంద్రంలో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు దళిత సంఘాల నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మాదిగలు, మాదిగ ఉపకులాల అభివృద్ధికి తెలంగాణ మంత్రి వర్గం కేబినెట్‌లో దళితులందరికీ అభయహస్తం పథకంలో రూ.1000 కోట్లు కేటాయించటం శుభపరిణామం అన్నారు. గతంలో పిడమర్తి ప్రతినిధి బృందం ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్యలను వివరించిన అనంతరం మంత్రివర్గం మంచి నిర్ణయం తీసుకోవటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గడ్డమీది గోపాల్, బొర్ర సురేష్, అరుణ్‌కుమార్, గొరిట దినేష్, కొత్తపల్లి కృష్ణ, మొగులయ్య, భూపతి వెంకట్రాములు, నరసింహులు, రామకృష్ణ, చంద్రశేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

కవయిత్రి మొల్లమాంబకు ఘన నివాళి


కవయిత్రి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బీసీ సమాజ్ నాయకులు

పాలమూరు, మార్చి 13 : సమాజంలో తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని బీసీ సమాజ్, కుమ్మరి సంఘం నాయకులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గ్రీన్‌బెల్ట్ ఏరియాలో మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. మొల్ల విగ్రహం ఏర్పాటుకు సహకారం అందజేసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మొల్ల రచన శైలి చాలా సులభతరంగ, సరళమైనదిగా ఉంటుందన్నారు. తాళ్లపాక అన్నమయ్య భార్య తాళ్లపాక తిమ్మక్క తరువాత చెప్పుకోదగిన రెండవ తెలుగు కవయిత్రి మొల్లమాంబగా అభివర్ణించారు. 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి మొల్ల తెలుగులో తను రాసిన రామాయణం మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో మోడి శ్రీనివాసులు, బుగ్గన్న, కౌన్సిలర్ కట్టా రవికిషన్‌రెడ్డి, నాగప్ప, మాసయ్య, ఆంజనేయులు, నర్సప్ప, బాలరాజు పాల్గొన్నారు.

విజయవంతమైన రక్తదాన శిబిరం

జడ్చర్ల, మార్చి 13 : జడ్చర్ల మునిసిపాలిటీలోని కావేరమ్మపేట గణేష్‌యూత్ సేన సభ్యుడు, శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యుడు గోనెల సత్యనారాయణ జ్ఞాపకార్థం బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కావేరమ్మ పేటలోని గ్రంథాలయం సమీపంలోని ఆటో స్టాండులో నిర్వహించిన ఈ శిబిరాన్ని మునిసిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశ్‌లు ప్రారంభించారు. ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన గోనెల సత్యనారాయణకు నివాళులు అర్పించే కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించినట్లు గణేష్‌యూత్ సేన గోనెల నరేందర్ తెలిపారు. 57 మంది రక్తదానం చేశారు. కౌన్సిలర్ కుమ్మరి రాజు, గుండు చంద్రమౌళి, సాగర్, జగదీశ్‌చారి పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ మండల అధ్యక్షురాలిగా కల్యాణి


కల్యాణిని సన్మానిస్తున్న వాసవీ క్లబ్ నాయకులు

మిడ్జిల్, మార్చి 13 : వాసవీ క్లబ్ కపుల్స్ మండల కమిటీని బుధవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మేడిశెట్టి రామకృష్ణ, రీజియన్ చైర్మన్ కండె కృష్ణల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా ఎన్నం కల్యాణి, ప్రధాన కార్యదర్శిగా పోల పద్మజ, కోశాధికారిగా ఎలిశెట్టి విజయలక్ష్మీలను ఎన్నుకున్నారు. మండలంలోని సామాజిక సేవ కార్యక్రమాలు విస్తృతం చేసి, ప్రజలకు ఉపయోగపడేవిధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి వాసవి క్లబ్ సేవలను మండలంలోని ప్రతీ గ్రామానికి తీసుకెళ్లాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మేడిశెట్టి రామకృష్ణ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో సన్మానించారు. అనంతరం కమిటీ ఎన్నికకు వచ్చిన రామకృష్ణతో పాటు, కండె కృష్ణలను వాసవి క్లబ్ తరఫున శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్‌జోన్ చైర్మన్ అఖిల్, నాయకులు లహరి, శ్రీనివాసులు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో సౌకర్యాలు కల్పించాలి

జడ్చర్ల, మార్చి 13 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతుల సమస్యలకు సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ కార్యాలయ సూపర్‌వైజర్‌కు, తహసీల్దార్‌లకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. బుధవారం మొదటగా బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ వద్ద మార్కెట్ కార్యాలయ సూపర్‌వైజర్ విజయ్‌చందర్‌ను కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. మార్కెట్‌కు 14 ఎకరాల స్థలం రికార్డులలో ఉందని, నేడు 5 ఎకరాలకు పరిమితం అయ్యిందని వివరించారు. అనంతరం తహసీల్దార్ సత్యనారాయణరెడ్డిని కలిసి, మార్కెట్ స్థలంపై సర్వే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్, రాజు, నాగయ్య, యాదయ్య, బాలరాజు, చంద్రయ్య, మహిపాల్ పాల్గొన్నారు.

అధికారుల తప్పిదంతో ఆందోళన

- గృహజ్యోతికి ఎంపికకాని అర్హులు
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రజలు
- ఆన్‌లైన్‌లో నమోదు చేయని అధికారులు



అభయాహస్తం ప్రజాపాలన దరఖాస్తు

హన్వాడ, మార్చి 13 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'గృహజ్యోతి' పథకం అమలు కోసం అభయహస్తం ప్రజాపాలన ద్వారా అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతీ ఇంటికి గృహజ్యోతి పథకం ద్వారా ఉచితంగా కరెంట్ ఇవ్వనున్నట్లు ప్రకటిం చింది. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్‌ను వినియోగించే కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది. అయితే, పాలమూర్ జిలాల్లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ప్రస్తుతం గృహజ్యోతి అమలు తాత్కాలికంగా ఆగిపోయింది. అభయాహస్తం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న కొందరి పేర్లు ఆన్‌లైన్‌లో కనిపించడంలేదు. వారిని విద్యుత్ బిల్లు చెల్లించాలని విద్యుత్ అధికారులు, సిబ్బంది ఒత్తిడి చేస్తున్నారు. మండలంలో దాదాపుగా ప్రతీ గ్రామంలో 10 మంది వరకు ఆన్‌లైన్‌లో నమోదు కానివారు ఉన్నారు. ప్రజాపానలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయనందున పథకానికి అర్హులు కాలేకపోయారని, అలాంటి వారికి న్యాయం చేయాలని ఇటీవల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు.

● తప్పు ఎవరిది : అభయాహస్తం ప్రజాపాలనలో పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో గృహజ్యోతి పథకానికి ఎంపిక కాలేదు. అర్హులైన వారి పేర్లు నమోదు చేయకపోవడంలో తప్పు ఎవరిది అనే ప్రశ్న తలెత్తింది. పంచాయతీ కార్యదర్శులదా, విద్యుత్ సిబ్బందిదో తెలియదు కానీ, అర్హులకు మాత్రం జీరో బిల్లు రావడం లేదు.

వారికి న్యాయం చేయాలి

మండలంలో గృహజ్యోతి పథకానికి అర్హులైన వారు చాలా మంది ఉన్నారు. వారి పేర్లను అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడంతో వారికి జీరో బిల్లు రావడం లేదు. ముఖ్యంగా విద్యుత్, మండల పరిషత్ అధికారులు స్పందించి వారికి న్యాయం చేయాలి.

- సీపీఎం నాయకుడు లక్ష్మయ్య

200 యూనిట్లు దాటిన వారి నుంచి బిల్లు వసూల్ చేస్తున్నాం

200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించిన వారి నుంచి విద్యుత్ బిల్లులు వసూల్ చేస్తున్నాం. ఎవరినీ ఒత్తిడి చేయడం లేదు. మొండి బకాయి దారులతో మాట్లాడి మా సిబ్బంది బిల్లులు తీసుకుంటున్నారు. ప్రస్తుతం కోడ్ వల్ల మాకు అన్ని బంద్ అయ్యాయి.

- విద్యుత్ శాఖ ఏఈ

నోడల్ అధికారుల నియామకం

- ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలి


మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి. రవి నాయక్

మహబూబ్‌నగర్ (కలెక్టరేట్), మార్చి 13 : రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో ఎన్నికల నిర్వహణకుగాను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలననుసరించి నోడల్ అధికారులను నియమించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ తెలిపారు. నోడల్ అధికారులందరు ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 18 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐ.టి., స్వీప్, లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీ ప్లాన్, ఈ.వి.యంల నిర్వహణ, ఎం.సి.సి., ఎన్నికల వ్యయ పర్యవేక్షణ, బ్యాలెట్ పేపర్, పోస్టల్ బ్యాలెట్, ఈ.టి.పి.బి.ఎస్, కంట్రోల్ రూమ్, సి.విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల కల్పన, పోలింగ్ బృందాల సంక్షేమం, తదితర అంశాలపై నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులు జాగ్రత్తగా నిర్వహించాలని పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, అదనపు ఎస్పీ రాములు, జడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, నోడల్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

గణితశాస్త్రం నిత్యజీవితంలో అవసరం

- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఫణీంద్ర


గణిత సదస్సులో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్స్, ప్రిన్సిపాల్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మార్చి 13 : సమాజంలో గణితశాస్త్రానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, అది నిత్యజీవితంలో ఎంతో అవసరం అని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఫణీంద్ర అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో జాతీయస్థాయి గణిత సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును పాలమూరు యూనివర్సిటీ పరీక్షల నిర్వహణా అధికారి డాక్టర్ కే.రాజ్‌కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా వచ్చిన ఫణీంద్ర పలు అంశాలపై వివరించారు. గణితంలో విద్యార్థులు పట్టుసాధించా లని సూచించారు. గణితం ప్రతిభ ఉంటే ఎక్కడైనా రాణించగల్గుతారన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి.ఎల్.రెడ్డి, పీయూ ప్రొఫెసర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రాములు, ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ ఈశ్వరయ్య, నిరంజన్ గౌడ్, ఎం.డి. ఇంతియాజ్, మురళీకాంత్, మాధవిలత, రామవేందర్‌కుమార్, అక్తర్ హుస్సేన్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయంపై పద్మశాలీల హర్షం


మాట్లాడుతున్న పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతరాములు

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 13 : పద్మశాలీల చిరకాల కోరిక పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేసినందుకు పద్మశాలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ పద్మశాలి సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక శివమార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం అనంతరాములు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఉన్న 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. చేత కార్మికులకు కూడా చేయూతనిస్తూ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు బిజ్జు శంకర్, సూర్యప్రతాప్, కొంగరి సత్యనారాయణ, పల్నాటి బాలరాజు, జన్ను వెంటేష్, కె. సుకుమార్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, కోడి రాజశేఖర్, కొంగరి వెంకటేష్, కిశోర్, దాసు వెంకటేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులు


ఉపాధ్యాయులైన విద్యార్థులు

దేవరకద్ర, మార్చి 13 : మండల కేంద్రంలోని ఉన్న అనూషకాన్వెంట్ హైస్కూల్లో ఉన్న పాఠశాలల్లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈఓగా మాదిహ, ఎంఈవో అలేఖ్య, హెచ్ఎంగా నందకిశోర్, ప్రధానోపాధ్యాయులుగా జునెద్‌బాబ ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మణెమ్మ, సరస్వతి, కల్పన, విశ్వప్రభ, బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత చెడువైపు వెళ్లవద్దు

- సీఐ గాంధీనాయక్
- కోయిలకొండలో సురక్ష కళాజాతా బృందంచే అవగాహన

మహబూబ్‌నగర్, మార్చి 13 : యువత గ్రామాలలో చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకునే దిశగా దృష్టి సారించాలని రూరల్ సీఐ గాంధీనాయక్ అన్నారు. చదువుకోవాల్సిన వయసులో ఇతర వ్యాపకాల జోలికి వెళ్లవద్దని సూచించారు. పోలీసు కళాజాతా బృందం ఆధ్వర్యంలో కోయిలకొండ మండలం అనంతపురం గ్రామంలో బుధవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాలు చేయవద్దని, ఎవరైనా చేస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 నెంబర్‌కు కాల్‌చేయాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలకు గురైతే 24 గంటల్లో 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్‌ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తిచేశారు. మంచిగా చదువుకు జీవితాలలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న కన్న తల్లిదండ్రుల పేరుతోపాటు ఊరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కోయిలకొండ ఎస్ఐ రాఘవేందర్, తహసీల్దార్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన

జడ్చర్ల, మార్చి 3 : మండలంలోని గంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బుధవారం క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌లపై అవగాహన కల్పించడంతో పాటు పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన స్వస్థ్య క్యాన్సర్ కేర్, డీఎంహెచ్ఓ, డీఆర్డీఏ, సీఏసీఐ, ఇండియన్ క్యాన్సర్ సొసైటీల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. 30 సంవత్సరాలపైబడి ఉన్న మహిళలు తమ ఆరోగ్యంపై తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ సందర్భంగా మహిళలకు ఓరల్, రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించిన అంశంపై అవగాహన కల్పించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ వాసుదేవ్‌చతుర్వేది, డాక్టర్ శారద, డాక్టర్ సింధూర, డాక్టర్ తాహ, డాక్టర్ వెంకటరమణలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య అధికారి డాక్టర్ సమత, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

గండీడ్, మార్చి 13 : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చల్మారెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శులతో తాగు నీటి సమస్యపై సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 22 గ్రామాల్లో తాగు నీటి సమస్య ఉన్నట్లు తమ సిబ్బంది గుర్తించారని పేర్కొన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించేం దుకు కార్యాచరణ తయారు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, ఎంపీవో శంకర్‌నాయక్, ఏఈలు, అనిల్, మద్దిలేటి, కార్యదర్శులు పాల్గొన్నారు.


మండల అభివృద్ధి కార్యాలయంలో నీటి సమస్యపై చర్చిస్తున్న అధికారులు

సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తప్పవు : డీఈవో

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, మార్చి 13 : ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవని డీఈవో రవీందర్ హెచ్చరించారు. మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం పాఠశాలకు పలువురు ఉపాధ్యాయులు హాజరుకాలేదన్న సమాచారం ఉందని డీఈవో తెలిపారు. దీనిపై విచారణ చేయించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుంటే చర్యలు తప్పవన్నారు. పరీక్ష సమయం ఎక్కువ మంది ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వద్దని ఇప్పటికే సూచించామన్నారు. ఈ విషయమై 'ఆంధ్రజ్యోతి' మిడ్జిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని ఫోన్ ద్వారా సంప్రదించగా తమ పాఠశాలలో 18 పోస్టులు ఉండగా 15 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నట్లు జీహెచ్ఎం తెలిపారు. ఇందులో ఐదుగురు ఉపాధ్యాయులు సెలువులో ఉన్నారని చెప్పారు. తాను డీఈవో కార్యాలయంలో మీటింగ్ ఉంటే వెళ్లానని, అక్కడ ఎంతమంది ఉపాధ్యాయులు హాజరు కాలేదో తెలియదని, ఈ విషయమై ఇన్‌చార్జి హెచ్ఎంను తెలుసుకునేందుకు సంప్రదించగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చిందన్నారు.

హేచరీస్‌లో వైద్య శిబిరం

మిడ్జిల్, మార్చి 13 : మండల కేంద్రానికి సమీపంలో మిడ్జిల్, వెలిజాల గ్రామాల మధ్య ఉన్న వెంకో హేచరీస్‌లో బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషికేష్, సీహెచ్‌వో రాము, మేనేజర్ శ్రీనువాసులు, హెల్త్ అసిస్టెంట్ దేవయ్య, ఆశవర్కర్ సుగుణమ్మ, నర్మద, సిబ్బంది తిమ్ములు, యాసీన ఉన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

నవాబ్‌పేట, మార్చి 13 : విద్యార్థులు సమాజం పట్ల సేవాభావం అలవర్చుకోవాలని ఎస్ఐ అభిషేక్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తీగలపల్లి గ్రామంలో మహబూబ్‌నగర్ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో చెత్తను ఏరివేసి, పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నర్మద, కళాశాల సిబ్బంది శ్రీవాణి, స్వాతి, హిమనీల తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిధులతో బోర్ డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

మిడ్జిల్, మార్చి 13 : మండలంలోని లింబ్యాతండా గ్రామ పంచాయతీలో బుధవారం ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి నిధుల ద్వారా బోరు డ్రిల్లింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. తండాలోని తాగు నీటి సమస్య తలెత్తకుండా బోరు డ్రిల్లింగ్ పనులు చేయించిన ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డికి తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌నాయక్, రవినాయక్, భాస్కర్‌నాయక్, రవి, శ్రీకాంత్‌నాయక్, ప్రకాష్‌నాయక్ ఉన్నారు.

మాజీల చూపు అధికార పార్టీ వైపు

హన్వాడ, మార్చి 13 : మండల మాజీ ప్రజాప్రతినిధులు పక్కపార్టీ వైపు చూస్తున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్యనాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు అధికార పార్టీ వైపు చూస్తున్నారు. వారం రోజుల క్రితం కొందరు మండల నాయకులు అధికార పార్టీ జిల్లా నాయకులను కలిసి పార్టీలో చేరేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక పార్టీ కోసం పని చేసి, ఓడిపోయాక గెలిచిన పార్టీలోకి వస్తే మా పరిస్థితి ఏమిటని అధికార పార్టీ నాయకులు అడ్డుపడడంతో చేరికలు ఆగిపోయాయి. కాగా ఇటీవల హన్వాడలో నిర్వహించిన కాంగ్రెస్ న్యాయ యాత్రలో వంశీచంద్‌రెడ్డి సమక్షంలో గుడిమల్కాపూర్ మాజీ సర్పంచి బాలగౌడ్, ఇబ్రహింబాద్ మాజీ సర్పంచి కృష్ణారెడ్డితో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామాలలో ఇతర పార్టీల నాయకులు, మాజీ, తాజా ప్రతినిధులను మన పార్టీలో చేర్చుకోవద్దని అధికార పార్టీ నాయకులు పట్టుబడుతున్నారు. కాగా ఎంపీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బలం ఉన్న నాయకులను చేర్చుకునేందుకు రాష్ట్ర నాయకత్వం సుముఖంగా ఉండడంతో చేరికలు ఉంటాయనే సంకేతాలు వస్తున్నాయి. దీంతో మండలంలోని ముఖ్య నాయకులు, ప్రధానంగా ఎంపీటీసీలను ఎమ్మెల్సీ ఎన్నికను దృష్టిలో పెట్టుకొని చేర్చుకునేందుకు అధికార పార్టీ సిద్ధమైనట్లు కొందరు నాయకులు చెప్పుతున్నారు. ఏదేమైనా పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలతో ఏ పార్టీ వారు ఆ పార్టీలో ఉంటారో ఇతర పార్టీలలో చేరుతారో త్వరలోనే తేలనుంది.

లెప్రసీ సర్వే పరిశీలన

రాజాపూర్, మార్చి 13 : లెప్రసీ ఇంటింటి సర్వేను బుధవారం రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రతాప్‌సంపత్ పరిశీలించారు. ఈ నెల 11 నుంచి 24వ తేదీ వరకు ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలని సూచించారు. మచ్చలు ఉండి, స్పర్శ లేకుండా ఉన్న వారి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే వారిని రాజాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో పర్యాయం పరిశీలించి చికిత్సతో పాటు మందులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జరీనాబాగేం, అధికారులు నరసింహారెడ్డి, హనుమంతు, శ్రీనివాస్, డాక్టర్ మధుసూదన్‌రావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవానికి రెండు వేల మంది విద్యార్థులు

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 13 : ప్రపంచ శాంతి, సామరస్యం సమానవత్వం పెంపొందించాలన్న సంకల్పంతో 100 దేశాల నుంచి 300 ఆధ్యాత్మిక సంస్థలు, సమకాలీన గురువులు గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవం పేరిట కొత్తూరు సమీపంలో కన్హా శాంతి వనంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు జోనల్ కో-ఆర్డినేటర్ కృష్ణారావు, సంస్థ ప్రతినిధి గద్దె ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ కార్యక్రమాన్ని మార్చి 15న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని తెలిపారు. ఈ మహోత్సవంలో మహబూబ్‌నగర్ పట్టణం నుంచి వివిధ ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, సాధకులు విద్యార్థులు 2 వేల మంది పాల్గొంటారని తెలిపారు.

16న ఎంఆర్‌పీఎస్ విస్తృత సమావేశం

గండీడ్, మార్చి 13 : ఈ నెల 16వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మహేందర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. 16న జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ నాయకులు పోలే బాలయ్య, వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, సురేష్, ఎంపీటీసీ బాలయ్య, చెన్నయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

రెండు ఇసుక లారీల పట్టివేత

జడ్చర్ల, మార్చి 13 : జడ్చర్ల మండలం ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాంతం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్నట్లు జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. ఇసుక అక్రమంగా తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో మంగళవారం అర్ధరాత్రి శంకరాయపల్లితండా వద్ద, జడ్చర్ల పట్టణంలోని క్లబ్‌రోడ్డులో ఇసుక లారీలను పట్టుకున్నట్లు తెలిపారు. లారీ ఓనర్, డ్రైవర్‌లపై కేసులు నమోదు చేసినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.